17 వ
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
ఏలూరు జిల్లా, పశ్చిమ గోదావరి జిల్లా
మంగళవారం,16 జూలై 2024

నారా లోకేష్‌ను కలిసిన ఎమ్మెల్యే నాయకర్

నరసాపురం,మేజర్‌న్యూస్: నియోజవర్గంలో బీసీ రెసిడెన్షియల్ గర్ల్స్, మత్స్యకారులరెసిడెన్షియల్ స్కూల్ పరిస్థితిని తెలుసుకుని తక్షణంతగుచర్యలు తీసుకోవాలని కావలసిన స్థలం కేటాయించాలని హెచ్‌ఆర్డి మినిస్టర్ నారా లోకేష్‌కి ఎమ్మెల్యే బొమ్మిడినాయకర్‌వినతిపత్రం అందజేశారు. సోమవారం ఆయన చాంబర్లో కలిసి నరసాపురం నియోజ వర్గంలో ఉన్న సమస్యలను క్లుప్తంగా వివరించి పరిష్కారం అయ్యేలాగా తగు చర్యలు తీసుకోవాలని,నియోజవర్గ అభివృద్ధికి తోడ్పడాలని మంత్రి నారాలోకేష్‌ని నాయకర్ కోరారు.

ఎమ్మెల్యే నాయకర్‌ను సత్కరించిన పవన్ కళ్యాణ్

నర్సాపురం,మేజర్ న్యూస్: నరసాపురం నియోజకవర్గంలో అత్యధిక మెజారిటీతో ఎమ్మెల్యేగా విజయం సాధించిన సందర్భంగా మంగళగిరి జనసేన పార్టీ కార్యాలయంలోసోమవారం"జనసేన ప్రజా ప్రతినిధుల సత్కారం" కార్యక్రమంలో బొమ్మిడి నాయకర్ ను జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ సత్కరించారు.

సమిష్టిగా జిల్లా అభివృద్ధికి కృషి

– ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పని చేయాలి
– రాష్ట్ర సమాచార, గృహ నిర్మాణ శాఖా మంత్రి కొలుసు పార్థసారధి

ఏలూరు,మేజర్ న్యూస్: ప్రజాప్రనిధులు, అధికారులు అందరం కలిసి జిల్లా అభివృద్ధికి సమిష్టిగా కృషిచేద్దామని రాష్ట్ర సమాచార పౌర సంబంధాలు, గృహ నిర్మాణ శాఖా మంత్రి కొలుసు పార్థసారధి పిలుపునిచ్చారు. స్థానిక కలెక్టరేట్ లోని గోదావరి సమావేశపు హాలులో సోమవారం సాయంత్రం అధికారులతో వివిధ వారీగా అమలు జరుగుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలపై జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి, జిల్లా ఎమ్మెల్యే లతో కలిసి సుదీర్ఘంగా సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి పార్థసారధి మాట్లాడుతూతమప్రభుత్వం ప్రజా శ్రేయస్సు,సంక్షేమాన్ని కాంక్షించే ప్రభుత్వమని, సంక్షేమ ఫలాలు ప్రతీ నిరుపేదకు అందడంతోపాటు,జిల్లాను అన్ని రంగాలలో అభివృద్ధి పధంలో నిలిపేందుకు అధికారులు ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలన్నారు. వార్షిక రుణప్రణాళికలో రైతులకు పంట రుణాలు 7300 కోట్ల రూపాయలు లక్ష్యంకాగా, కౌలు రైతులకు కేవలం 250 కోట్ల రూపాయలు మాత్రమే లక్ష్యంగా నిర్ణయించారని అన్నారు.జిల్లాలో పేదల గృహ నిర్మాణ పధకంలో ఇళ్ల నిర్మాణ పనులు పూర్తి చేయని కాంట్రాక్టర్లకు డబ్బులు చెల్లించిన వారిపై చర్యలు తీసుకోవడంతో పాటు,కాంట్రాక్టర్లపై కేసులు నమోదు చేయాలన్నారు. చేపల చెరువులకు కోడి వ్యర్ధాల వినియోగం కారణంగా ప్రజలు అనారోగ్యం బారిన పడడమే కాక, వాతావరణం మంచినీరు వనరులు కలుషితం అవుతాయని, వీటిపై నిఘా పెట్టి కోడి వ్యర్ధాలను చేపల చెరువులకు తరలించే వారిపై కేసులు నమోదు చేయడంతోపాటు సదరు వాహనాలను సీజ్ చేయాలనీ మంత్రి అధికారులను ఆదేశించారు. సమావేశంలో ప్రజాప్రతినిధులు తెలియజేసిన సమస్యలను వెంటనే పరిష్కారాన్ని చర్యలు తీసుకోవాలని మంత్రి అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ జిల్లాలో నియోజకవర్గాల వారీగా అమలు జరుగుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజాప్రతినిధులతో సమీక్షించేందుకు సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ ,ఏలూరు ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య (చంటి), కైకలూరు శాసనసభ్యులు డా.కామినేని శ్రీనివాస్ ,ఉంగుటూరు శాసనసభ్యులు పత్సమట్ల ధర్మరాజు, చింతలపూడి శాసనసభ్యులు సొంగా రోషన్ కుమార్,గోపాలపురం శాసనసభ్యులు మద్దిపాటి వెంకటరాజు నియోజ కవర్గాల సమస్యలను వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ బి.లావణ్య వేణి, ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి సూర్యతేజ, ఆర్డీఓలు ఎన్.ఎస్.కె. ఖాజావళి, కె.అద్దయ్య, వై. భవాని శంకరి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

అర్జీదారులకు నాణ్యమైన పరిష్కారం

–ప్రజా సమస్యలపై ప్రత్యేక శ్రద్ధ చూపాలి : జిల్లా కలెక్టర్

ఏలూరు,మేజర్ న్యూస్: ప్రజా సమస్యల పరిష్కార వేదికలో స్వీకరించిన అర్జీలకు అర్జీదారులు సంతృప్తి చెందేలా నాణ్యమైన పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్ గోదావరి సమావేశ మందిరంలో ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అర్జీదారుల నుంచి జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి అర్జీలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తోపాటు జిల్లా జాయింట్ కలెక్టర్ బి.లావణ్యవేణి,డిఆర్డిఏ పిడి ఆర్. విజయరాజు,ఏలూరుఆర్డిఓ ఎన్ఎస్‌కె ఖాజావలి,స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఎం.ముక్కంటితదితరులుఉన్నారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి మాట్లాడుతూగృహహింసకు సంబంధించి ఎక్కువగా ఫిర్యాదులు అందుతున్నాయని పోలీస్‌అధికారులువాటిపై తగు విచారణ చేసి కౌన్సిలింగ్ నిర్వహించి సంబంధిత యాక్షన్ టేకెన్ రిపోర్టు సమర్పించాలని ఆదేశించారు.

– పకడ్బందీగా సీనియర్ సిటిజన్ల సంక్షేమ చట్టాలు –వయోవృద్ధుల సంక్షేమ చట్టాన్ని పటిష్టంగాఅమలుచేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఏలూరు పత్తేబాద్‌కు చెందిన కె.వెంకట సత్యనారాయణ అర్జినీస్తూ డబ్బులు కోసంతమపై కుమారుడు క్రిమినల్ కేసులు పెడుతూ హింసిస్తున్నారని ఫిర్యాదు చేశారు. తమకు వారి నుండి రక్షణ కల్పించి భృతి ఇప్పించాలని కోరారు. దీనిపై కలెక్టర్ స్పందిస్తూ సంబంధిత విషయంపై అవసరమైన చర్యలు తీసుకోవాలని ఏలూరు ఆర్డివోను కలెక్టర్ ఆదేశించారు. పెదవేగి మండలం నడిపల్లికి చెందిన కొల్లి మణికుమార్ అర్జీని ఇస్తూ మానసికంగా కృంగి ఫిట్స్,కళ్లు తిరుగుతూ నడవలేని,మాట్లాడలేని పరిస్థితిలో ఉన్న తమ కుమారుడు పూర్తిగావీల్ చైర్ పైనే జీవించవలసివస్తుందని అతని ఆధారానికి ప్రభుత్వం కల్పిస్తున్న రూ.15 వేలు పెన్షన్ మంజూరు చేయాలని కోరారు. ఈ విషయంపై కలెక్టర్ స్పందిస్తూ వైద్య ఆరోగ్యశాఖ అధికారులు తగు పరిశీలన చేసి సంబంధిత నివేదికను డిఆర్‌డిఎపిడికిఅందజేయాలని ఆదేశిం చారు. టి.నర్సాపురం మండలం బంధంచర్లకు చెందిన అనుమోలు ప్రభాకరరావు అర్జీనిస్తూ తమ భూమి అమ్ముకొని టి.నర్సాపురం ప్రైమరీ అగ్రకల్చరల్ కొపరేటివ్ సొసైటీనందు రూ.18 లక్షలు టర్మ్ టిపాజిట్ చేశామని,అయితే కాల పరిమితి పూర్తయినా నగదు ఇవ్వడం లేదని తెలిపారు. దీనిపై కలెక్టర్ స్పందిస్తూ సంబంధిత విషయంపై విచారణ చేసి చర్యలు తీసుకోవాలని నూజివీడు డివిజనల్ కోఆపరేటివ్ అధికారిని అదేశించారు. పోలవరం మండలం ఎల్ఎన్ డిపేటకు చెందినసిహెచ్‌వీర్రాజు అర్జీ ఇస్తూ తమ ఇల్లు అగ్నిప్రమాదానికి గురైయిందని ఇల్లు మంజూరు చేయాలని కోరారు.

ఎమ్మెల్యే బొలిశెట్టిని సత్కరించిన పవన్ కళ్యాణ్

తాడేపల్లిగూడెం,మేజర్ న్యూస్ : మంగళగిరిలోని జనసేన పార్టీ కేంద్ర కార్యాలయంలో సోమవారం రాష్ట్రంలో ఎన్నికల్లో విజయం సాధించిన పార్టీ శాసనసభ్యులను జనసేన పార్టీ అధినేత, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ సత్కరించారు. అందులో భాగంగా తాడేపల్లిగూడెం శాసనసభ్యులుగా ఎన్నికైన బొలిశెట్టి శ్రీనివాసులును పవన్ కళ్యాణ్ సన్మానించారు.

చించినాడ వద్ద గోదావరిలో దూకి యువకుడు ఆత్మహత్య

యలమంచిలి,మేజర్ న్యూస్: యలమంచిలి మండలం చించినాడ గ్రామం గోదావరి నదిలో శనివారం అర్ధరాత్రి రవి తేజ అనే యువకుడు గోదావరి నదిలో దూకి ఆత్మహత్యకు పాల్పడ్డాడు, సోమవారం ఉదయం గోదావరి నది ఒడ్డున శవమై తేలడంతో పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నారు, పాలకొల్లు ప్రభుత్వ ఆసుపత్రి నందు శవపంచనామా నిర్వహించారు. ఆత్మహత్యకు గల కారణాలు తెలియల్సివుందని పోలీసులు చెప్పారు, ఈ కేసును ఎస్ఐ దార్యప్తు ప్రారంభించినట్టు తెలిపారు.

చిన్న వెంకన్న సేవలో జిల్లా ఎస్పీ ప్రతాప్ శివ కిషోర్

ద్వారకాతిరుమల,మేజర్ న్యూస్: ప్రఖ్యాతి గాంచిన ప్రముఖ పుణ్యక్షేత్రం చిన్న వెంకన్న ఆలయానికి జిల్లా నూతనఎస్పీ ప్రతాప్ శివ కిషోర్ దంపతులు సోమవారం ఉదయం ఆలయానికి విచ్చేశారు. వారికి ఆలయ అధికారులు పండితులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలుకుగా వారు బంగారు వాకిటిన ప్రవేశించి స్వామివారిని, పద్మావతి,అలివేలుమంగ అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు అనంతరం ఆలయ ముఖ మండపంలో వేద పండితులు వేద ఆశీర్వచనాలు పలికి స్వామివారి శేష వస్త్రాన్ని ప్రసాదాలను అందజేశారు. డీఈవో,ఏఈఓలు నటరాజ్, మెట్టపల్లి దుర్గారావు స్వామివారి జ్ఞాపికను అందించారు.

ఏలూరు జిల్లా ఎస్పీ శివ కిషోర్ బాధ్యతల స్వీకారం

– నేరస్తులు భయపడేలా,ప్రజలు మెచ్చేలా ఉద్యోగ నిర్వహణ
– 112,జిల్లా ఎస్పీ వాట్సప్ నెంబర్ 9550351100కు ఫిర్యాదులు పంపవచ్చు

ఏలూరు,మేజర్ న్యూస్: ఏలూరు జిల్లా ఎస్పీగా కొమ్మి ప్రతాప శివ కిషోర్ సోమవారం జిల్లాపోలీస్ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు.ఏలూరు జిల్లా ఎస్పీగా నియమించినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకి,రాష్ట్ర డిజిపి సిహెచ్ ద్వారకా తిరుమల రావుకి కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా పదవి బాధ్యతలు స్వీకరించిన జిల్లా ఎస్పీ మాట్లాడుతూ నేరస్తులు భయపడేలాగా, ప్రజలు మెచ్చేలా పోలీస్ ఉద్యోగ నిర్వహణ చేస్తామని మహిళల పై జరుగుతున్న అఘాయిత్యాలపై త్వరితగతిన దర్యాప్తులను మహిళా పోలీస్ సిబ్బందితో నిర్వహించుట కొరకు ప్రత్యేకమైన చర్యలు తీసుకుంటామని,పోలీస్ స్టేషన్‌కి వచ్చే బాధితుల సమస్యలను తెలుసుకొనిసిబ్బంది వారితో మర్యాదపూర్వకంగా నడుచుకోవాలని ,సిబ్బంది క్రమ శిక్షణ తోటి మెరుగైన ప్రజాసేవ అందించేలాగా సిబ్బందికి తగిన సూచనలు సలహాలు,ఆదేశాలు ఇస్తామని తెలిపారు. రహదారి ప్రమాదాల నివారణ కొరకు ప్రత్యేకమైనటువంటి చర్యలు తీసుకుంటామని,సైబర్ నేరాలపై ప్రత్యేకమైనటువంటి అవగాహన కార్యక్రమాలను జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తామని, ప్రతి సోమవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో పబ్లిక్ గ్రీవెన్స్‌డే నిర్వహించి ప్రజల నుంచి వినతులను స్వీకరించి వాటిపై కాల పరిమితిలోపు సత్వరమే పరిష్కారం దిశగా చర్యలు తీసుకుంటామని గంజాయి రవాణా, మద్యం,నాటు సారా అక్రమ రవాణా జరగకుండా ప్రత్యేకమైనటువంటి చర్యలు తీసుకుంటామని తెలిపారు.

ప్రజలకు అవసరమైన సమయాలలో తగిన రీతుల్లో సహాయ సహాయకారాల అందించడం కొరకు112,జిల్లాఎస్పీవాట్సప్ నెంబర్ 9550351100కు 24/7 అందుబాటులో ఉండేలాగా ఏర్పాటు చేస్తున్నట్లు,ప్రజలు సమస్యలను వాట్సాప్ నెంబర్ గాని డైలీ 112 గాని తెలియ చేసిన వెంటనే సత్వర న్యాయం అంద చేసేలాగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. అనంతరం ఐజి జివిజి అశోక్ కుమార్‌ను ఎస్పి శివ కిషోర్ మర్యాదపుర్వంకంగా కలుసుకున్నారు.

జర్నలిస్టుల సమస్యలపై కలెక్టర్‌కు వినతి

భీమవరం/తాడేపల్లిగూడెం,మేజర్‌న్యూస్: పశ్చిమగోదావరిజిల్లా భీమవరంలో ప.గో.జిల్లా కలెక్టర్ చదలవాడ నాగారాణిని ఆమె కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసిన ఏపీయూడబ్ల్యూజే జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా, తాడేపల్లిగూడెం ప్రెస్ క్లబ్ నాయకులు. జిల్లాలో ఉన్న జర్నలిస్టుల సమస్యలను జర్నలిస్టు నాయకులు కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లారు. జర్నలిస్టుల ప్రధాన సమస్యలైన ఇళ్ల స్థలాల ఏర్పాటు అందులో ఇంటి నిర్మాణం, అక్రిడిటేషన్ లలో చేర్పులు, మార్పులు అలాగే జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేటు పాఠశాలలో 50శాతం ఫీజు రాయితీ కల్పన తదితర అంశాలతో కూడిన వినతిపత్రం కలెక్టర్కు అందజేశారు.జర్నలిస్టునాయకులు వినతిపై సానుకూలంగా స్పందించిన కలెక్టర్ నాగరాణి తగు చర్యలు తీసుకుంటానని జర్నలిస్టులకు హామీ ఇచ్చారు. ముందుగా కలెక్టర్ కు బుద్ధుడి ప్రతిమను అందించారు. ఈ కార్యక్రమంలో ఏపీయూడబ్ల్యూజే ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షుడు జక్కంశెట్టి శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు గారపాటి ప్రసాద్, తాడేపల్లిగూడెం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు తమ్మిశెట్టి రంగసురేష్, ఉపాధ్యక్షుడు చింతకాయల దొరబాబు,భీమవరం ప్రెస్ క్లబ్‌కార్యదర్శికమ్మిల హనుమంతరావు, సహాయకార్యదర్శినిమ్మలఆది, తాడేపల్లిగూడెం ,భీమవరం ప్రెస్ క్లబ్ సభ్యులు వానపల్లి పుండరీకాక్షుడు, జీ.వెంకటేష్, చింతపల్లి ఆదిత్య, కేత సత్యనారయణ తదితరులు పాల్గొన్నారు.

కోడే వెంకట్రావు 101వ జయంతి వేడుకల్లో

డైమండ్స్ లయన్స్ క్లబ్ సేవలు

తాడేపల్లిగూడెం,మేజర్ న్యూస్: తాడేపల్లిగూడెం 5వార్డు అంగన్వాడీ కేంద్రంలో తాడేపల్లిగూడెం డైమండ్స్ తరుపున ఫుడ్ కమిటీ లయన్స్ మానేపల్లి సునీల్ సహకారంతో మున్సిపల్ తొలి చైర్మన్ కీ శే. డా కోడే వెంకట్రావు101వ జయంతి వేడుకలు సందర్భంగా చిన్నారు లకు కుర్చీలు పౌష్టికాహారం పంపిణీ చేశారు.

ఫాస్ట్ గవర్నర్ లయన్ గట్టిం మాణిక్యాలరావు పుట్టినరోజు సందర్భంగా ముఖ్య అతిథి క్లబ్ ఉపాధ్యక్షులు లయన్ చెన్నా రెడ్డి సతీష్ చేతులు మీదుగా బాలింతలకు కుర్చీలు భవిత విద్యార్థులకు స్టేషనరీ అందజేశారు. ఈసందర్భంగా ప్రజా వైద్యులు కోడే వెంకట్రావు సేవలు మరువలేనివి పలువురు కొనియాడారు. ఈకార్యక్రమంలో లయన్స్ ప్రియాంక, జామి సత్యనారాయణ ఉపాధ్యాయులు బాల ఈశ్వరయ్య కుమారి అంగన్వాడీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పాశ్చానగరంలో దారుణం – సిఆర్‌పిఫ్ పోలీస్ కిరాతకం

లింగపాలెం,మేజర్ న్యూస్: లింగపాలెం మండలం పాశ్చానగరం గ్రామంలో రెండు నెలలు పసిబాబుని పీక నులిమి చంపిన సిఆర్‌పిఎఫ్ కానిస్టేబుల్. ఈ కిరాతక ఘటనతో గ్రామస్తులు నివ్వెరపోయారు. సిఆర్‌పిఎఫ్ కానిస్టేబుల్ చలపాటి బాలాజీ ఏలూరు కోర్టుకు వాయిదాకి వచ్చి అక్కడ భార్యను, మామని చితకబాది తిరిగి పాశ్చానగరం అత్తగారి ఇంటికి వచ్చి మరదలను,అత్తని కొట్టి మరదలి 2 నెలల పసిబాబును పీక నులిమి చంపిన వైనం సిఆర్‌పిఎఫ్ కానిస్టేబుల్. అనంతరం బాలాజీకి గ్రామస్తులు దేహశుద్ధి చేశారు. చింతలపూడి ప్రభుత్వాసుపత్రికి బాబు మృతదేహం తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న ధర్మాజీ గూడెం పోలీసులు.

జిల్లా కలెక్టర్‌ను కలిసిన నూతన ఎస్‌పి

ఏలూరు,మేజర్ న్యూస్: ఏలూరు కలెక్టరేట్‌లోని సోమవారం జిల్లా కలెక్టర్ కె.వెట్రి సెల్వికి పూల మొక్కను అందించి మర్యాదపూర్వకంగా కలిసిన ఏలూరు జిల్లా ఎస్పీ కొమ్మి ప్రతాప్ శివ కిషోర్.

చిరస్మరణీయులు,ఆత్మీయులు జిజ్జువరపు జయరాజు

ఏలూరు,మేజర్ న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దళిత హక్కుల పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు

జిజ్జువరపు జయరాజు 54వ జయంతి సందర్భంగా ఏలూరు, ఆర్.ఆర్.పేట సమితి కార్యాలయంలో కేక్ కట్ చేసి, వృద్ధ మహిళలకు, వితంతువు లకు చీరలు పంపిణీ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు జిజ్జువరపు ప్రతాప్ కుమార్ నిర్వహణలో ముఖ్య అతిథులుగా విచ్చేసిన భారతీయ బౌద్ధ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు బేతాళ సుదర్శనం జిజ్జివరపు జయరాజు సేవలను గుర్తు చేసారు.

ఈ కార్యక్రమంలో నెర్సు రామారావు , మాత్రపు లోకేష్ , జుంజూమ్ మోజేష్, జగన్, రఘు , లోకేశ్వర్ రావు , దుర్గారావు, జగ్గారావు , శ్రీను , రమణ , ఎస్.కె.ఫాతిమా , జె.భాను ప్రకాష్, జె.విజయ్ ప్రకాష్, మరియరాజు, యోహాను జయరాజు అభిమానులు, డి.హెచ్.పి.ఎస్ కార్యకర్తలు నివాళులు అర్పించారు.

18 నుండి కుష్టు వ్యాధిపై ఇంటింటి సర్వే

నరసాపురం,మేజర్ న్యూస్ : ఈనెల 18 నుండి ఆగస్టు 2 వరకు కుష్టు వ్యాధిపై పట్టణంలో ఇంటింటి సర్వే నిర్వహించనున్నట్లు ప్రోగ్రాం ఆఫీసర్ జక్కంపూడి రాంప్రసాద్ తెలిపారు. సోమవారం పట్టణంలోని మూడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలోని ఏఎన్ఎం లు, ఆశా వర్కర్లకు శిక్షణ ఇచ్చారు. జాతీయ కుష్టు నివారణ కార్యక్రమంలో భాగంగా ఈ సర్వే చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. కుష్టు వ్యాధిపై ప్రజల్లో అవగాహన కల్పించివ్యాధికి గల కారణాలు,చికిత్స తదితర వివరాలను ప్రజలకు తెలియజేయునన్నారు. పాఠశాలల్లోని విద్యార్థులకు స్పర్శ లేని మచ్చలు ఉంటే వెంటనే వైద్య చికిత్సలు చేయించాలన్నారు. పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్లు సోనియా, సత్య భూషణ్, ప్రసన్న తదితరులు పాల్గొని మాట్లాడారు. అనంతరం కుష్టి వ్యాధికి సంబంధించిన పోస్టర్ ను డాక్టర్లు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత డిపిఎమ్ఓ, పాల్గొన్నారు.

బీసీ శాఖా మంత్రిని కలసిన అగ్నికుల క్షత్రియ నేత ఠాగూర్

నర్సాపురం,మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బీసీ సంక్షేమ, ఆర్థికంగా వెనుకబడిన వర్గాల సంక్షేమం జౌళి,వస్త్ర పరిశ్రమల శాఖా మంత్రి ఎస్.సవిత ని విజయవాడ లోని కార్యాలయంలో టిడిపి రాష్ట్ర అగ్నికుల క్షత్రియ సాధికార కమిటీ కన్వీనర్ కొప్పాడ రవీంద్రనాథ్ ఠాగూర్ మర్యాదపూర్వకంగా కలిశారు. సోమవారం జరిగిన ఈ కార్యక్రమం సందర్భంగా మంత్రికి శుభాకాంక్షలు తెలిపారు.

ప్రజా సమస్యలు సకాలంలో, శ్రద్ధతో పరిష్కరించాలి

భీమవరం,మేజర్ న్యూస్: ప్రజల సమస్యలను శ్రద్ధతో సకాలంలో సానుకూలంగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ లోని గ్రీవెన్స్ సమావేశ మందిరం నందు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, జిల్లా జాయింట్ కలెక్టర్ సి.వి ప్రవీణ్ ఆదిత్య, డిఆర్ఓ జె.ఉదయ భాస్కరరావు, కె.ఆర్.ఆర్.సి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ బి.శివన్నారాయణ రెడ్డి, గ్రామ, వార్డు సచివాలయాల అధికారి కె.సి.హెచ్ అప్పారావు, తదితరులు పాల్గొన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక "మీకోసం" నిర్వహించి వివిధప్రాంతాల ప్రజల నుండి అర్జీలను జిల్లా కలెక్టర్ స్వీకరించారు. జిల్లా నలుమూలల నుండి వివిధ ప్రాంతాల ద్వారా వచ్చిన ప్రజలు 129 అర్జీలను సమర్పించారు.

– మీకోసంలో వచ్చిన కొన్ని వినతులు –పెనుగొండ మండలం చెరుకువాడ గ్రామం నుండి కునపరెడ్డి సుబ్బారావు. తన ఇద్దరు కుమారులు తనను మోసం చేసి స్థలం, ఇల్లు రిజిస్ట్రేషన్ చేయించుకుని బయటకు పంపివేశారు నాకు ఎటువంటి ఆధారం లేదు న్యాయం చేయాలని ఫిర్యాదులో పేర్కొన్నారు. యలమంచిలి మండలం మేడపాడు గ్రామానికి చెందిన తోట వీరభద్రరావు,10 సంవత్సరముల క్రితం నా భార్యకు ఇద్దరు కవల పిల్లలకు జన్మనివ్వగా వారికి ఆరోగ్య సమస్యలు ఉన్నవని డాక్టర్లు తెలియజేశారు. 7 సంవత్సరములు వయస్సు వచ్చిన తర్వాత ఒక పాప చనిపోయినది,రెండవ పాప (మాధవి) ఇప్పుడు 10 సంవత్సరములు వయస్సు వచ్చినది, పాపకు ఉన్న అనారోగ్యలు కారణంగా ఆందోళనగా ఉందని కలెక్టర్‌కు విన్నవించుకున్నారు. దీనిపై స్పందించిన జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ఆరోగ్యశ్రీ ద్వారా వైద్యం పొందేలా సంబంధించిన డాక్టర్లకు రిఫర్ చేయాలని జిల్లా ఆరోగ్యశ్రీ కోఆర్డినేటర్ డా.కీర్తిని ఆదేశించారు. మొగల్తూరు మండలం శేరేపాలెం గ్రామం నుండి పోతునిడి వెంకటేశ్వరావు తనకు ఉన్న భూమి ఆక్రమణకు గురైనదని సర్వే చేయించాలని కోరగా మండల సర్వేలు వచ్చి సర్వే చేసి సరిహద్దు భూముల్లో 19 సెంట్లు ఎక్కువగా ఉన్నదని తెలిపి ఉన్నారు, అనంతరం సర్వే రాళ్లు పాతినారు సర్వే రిపోర్టు ఇవ్వడం లేదు సర్వే రిపోర్ట్ ఇప్పించాలని ఫిర్యాదులో పేర్కొన్నారు. అర్జీలు స్వీకరణ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ సి.విప్రవీణ్ ఆదిత్య, డిఆర్ఓ జె.ఉదయ భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

సంచార జాతులకు బిసి.డి ఎన్ టి సర్టిఫికెట్స్ ఇవ్వాలి

కైకలూరు,మేజర్ న్యూస్: ఆనాటి ఆంగ్లేయుల ప్రభుత్వం కొన్ని కులాలను క్రిమినల్ తెగలగా ప్రకటించింది. దేశ స్వతంత్రం కోసం పోరాడిన సంచార తెగలుగా మిగిలిపోయారు. 1947 ఆగస్టు 15వ తేదీన దేశానికి స్వతంత్రం వచ్చిన వీరికి మాత్రం స్వతంత్రం రాలేదు. దేశవ్యాప్తంగా సుమారుగా 15 కోట్లు మంది మన రాష్ట్రంలో సుమారుగా 70 లక్షల మంది పైగా ఉన్నారు. కేంద్ర సామాజిక న్యాయశాఖ దేశవ్యాప్తంగా బీసీల్లో ఉన్న సంచార జాతులకు బిసి, డి ఎన్ టి సర్టిఫికెట్స్ ఇవ్వాలని రాష్ట్ర ముఖ్య కార్యదర్శులకు జారీ చేశారు. కేంద్ర ప్రభుత్వం ఉత్తర్వులు మేరకు సంచార జాతులకు సర్టిఫికెట్ ఇవ్వాలని జిల్లా జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అఖిల భారత సంచార జాతుల అభివృద్ధి మండలి అధ్యక్షులు భలే వెంకటేశ్వరరావు (చిరంజీవి) ప్రధాన కార్యదర్శి సైదు రామకృష్ణ మౌళి, రాష్ట్ర ఉపాధ్యక్షులు గుమ్మ రాము,తదితరులు పాల్గొన్నారు.

31న నరసాపురం బార్ సోసియేషన్ ఎన్నికలు

నర్సాపురం,మేజర్ న్యూస్: 2024 – 25 సంవత్సరానికి గాను బార్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులతో పాటు ఇతర కార్యవర్గాన్ని ఎన్నుకునేందుకు అర్హత కలిగిన అభ్యర్థుల నుండి నామినేషన్ల స్వీకరించనున్నట్లు ఎన్నికల అధికారి నల్లి మెల్లి జోసెఫ్ తెలిపారు. ఈనెల 19,20 తేదీలలో ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు నామినేషన్ల స్వీకరణ జరుగుతుందన్నారు. 22వ తేదీ ఉదయం 10 నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు స్క్రూటిని నిర్వహిస్తామని, 24, 25 తేదీలలో ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు నామినేషన్ ఉపసంహరణ ఉంటుందని జోసఫ్ తెలిపారు. 31వ తేదీ ఉదయం 10 నుండి సాయంత్రం 4 గంటల 30 నిమిషంలవరకు కోర్టుల ప్రాంగణంలో ఎన్నికలు జరుగుతాయి అన్నారు. ఐదు గంటలకు కౌంటింగ్ నిర్వహిస్తామని, పూర్తి వివరాల ను నోటీస్ బోర్డ్‌లో ఉంచినట్లు ఎన్నికల అధికారి జోసెఫ్ తెలిపారు.

మాన్వితను ఆదర్శంగా తీసుకోవాలి - ఎమ్మెల్యే నాయకర్

నర్సాపురం,మేజర్ న్యూస్ : విద్యార్థులకు అవసరమైన పుస్తకాలు, ఇతర విద్యా సామాగ్రి అందజేసిన యనుమల మాన్వితా ను యువతరం ఆదర్శంగా తీసుకోవాలని ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ అన్నారు. ఆదివారం రాత్రి స్థానికటైలర్ హై స్కూల్లో విద్యార్థులకు పాఠ్యపుస్తకాలను ఎమ్మెల్యే చేతుల మీదుగా అందించారు. నియోజకవర్గంలో అత్యధిక మెజార్టీతో గెలుపొందిన నాయకర్ ను టైలర్ హై స్కూల్ గ్రౌండ్ యూత్ ఆధ్వర్యంలోసత్కరించారు. పవన్ కళ్యాణ్ సూచనల మేరకు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు యనుమల సతీష్ తెలిపారు.

జనసేనలో క్రియాశీలక సభ్యులుగా చేరండి

– నూజివీడు సమన్వయకర్త బర్మా ఫణి బాబు

నూజివీడు,మేజర్ న్యూస్ : నూజివీడు నియోజకవర్గంలోని జనసేన పార్టీ అభిమానులు జనసేన పార్టీలో క్రియాశీల సభ్యులుగా చేరి 5 లక్షల జీవిత భీమాతో పాటు 50 వేల ప్రమాద బీమా పొందగలరని జనసేన పార్టీ నూజివీడు నియోజకవర్గ సమన్వయకర్త బర్మా ఫణి బాబు అన్నారు. సోమవారం జరిగిన సమావేశంలో అయన మాట్లాడుతూ జనసేన అధినేత డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు ఈ నెల 18వ తేది నుంచి 28వ తేది వరకు క్రియాశీల సభ్యత్వం నమోదు కార్యక్రమం జరుగుతుందని, నూజివీడు నియోజకవర్గంలోని ప్రతి మండలంలోని గ్రామంలోనూ జనసేన పార్టీ నియమించిన సభ్యత్వ నమోదు వాలంటీర్లతో ప్రతి ఒక్కరూ తమ సభ్యత్వాన్ని నమోదు చేసుకోవాలని కోరారు. నూజివీడు నియోజకవర్గంలోని జనసైనికులు, జనసేన నాయకులు, వీర మహిళలు ఈ సభ్యత్వనమోదు కార్యక్రమంలో క్రియాశీలకంగా పనిచేసి రాష్ట్రంలోనే అత్యధికంగా సభ్యత్వాలు నమోదు అయ్యేలా కృషి చేయాలని బర్మా ఫణి బాబు పిలుపునిచ్చారు. నూజివీడు నియోజకవర్గంలో క్రియాశీలక సభ్యత్వం నమోదు చేసే వాలంటీర్ల వివరాలు జనసేన పార్టీ ద్వారా సోషల్ మీడియా, వాట్సాప్ గ్రూప్‌ల ద్వారా ప్రతి ఒక్కరికి తెలిసేలా చర్యలు చేపడతామని బర్మా ఫణి బాబు అన్నారు.

దివ్య క్షేత్రంలో భక్తులకు ఆధ్యాత్మికతతో పాటు ఆహ్లాదం

ద్వారకాతిరుమల,మేజర్న్యూస్: చిన్న తిరుపతిగా పేరుగాంచిన ద్వారకాతిరుమల దివ్య క్షేత్రంను దర్శించిన భక్తులు ఆనందంలో మునిగి తేలుతున్నారు. ఆధ్యాత్మికతతో పాటు భక్తుల ఆహ్లాదానికి దేవాదాయ శాఖ అధికారులు ఎనలేని కృషి చేస్తున్నారు. ఇటీవల కాలంలో దేవాలయం అభివృద్ధి కార్యక్రమాలు జోరుగా సాగుతుంది. రాష్ట్రంలోనీ ప్రముఖ దేవాలయాలలో ద్వారకా తిరుమల చిన్నవెంకన్న ఆలయం ఒకటి నిత్యం వేలాది మంది భక్తులు ఆలయానికి చేరుకుని తమ మొక్కుబడులు తీర్చుకుని స్వామివారిని దర్శించుకుంటారు. ఆలయంలో ఎక్కడ చూసినా ఆధ్యాత్మిక శోభభక్తులను పరవశింప చేస్తుంది. అదేవిధంగా ఆలయ సమీపంలో ఆగ్నేయ భాగంలో కొంతకాలం క్రితం భక్తుల ఆహ్లాదం కోసం రూ.1.75 కోట్లతో మాధవకుంట పుష్కరిణి ఆలయ అధికారులు సుందరీకరణలో భాగంగా అభివృద్ధి చేశారు. పుష్కరిణి చుట్టూ భక్తులు సేదతీరే విధంగా మొక్కలు నాటి వాకింగ్ ట్రాకులు ఏర్పాటు చేశారు. అదేవిధంగా పుష్కరిణిలో మ్యూజికల్ ఫౌంటెన్ నిర్మించారు. ఇక స్వామివారి దర్శనం అనంతరం భక్తులు మాధవ కుంట పుష్కరిణి వద్దకు చేరుకొని అక్కడ ఉన్న ఆహ్లాదకర వాతావరణంలో సేదతీరుతున్నారు.

పుష్కరిణిలో ఉన్న చిన్న చిన్న చేపలు చూస్తూ ఆనందిస్తున్నారు. పుష్కరిణి అంచున వారి కాళ్లు నీళ్లలో పెట్టి కూర్చున్నప్పుడు అందులో ఉన్న చిన్న చిన్న చేపలు వారి కాళ్ళను చిలిపిగా తాకుతున్న మధురానుభూతితో మైమరిచిపోతున్నారు. ఆలయంలో ఆధ్యాత్మికతతో పాటు ఆహ్లాదకర వాతావరణంలో భక్తులు సేదతీరాలనే ఉద్దేశంతో ఆలయ అధికారులు చేసిన ఏర్పాట్లపై భక్తులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

శ్రీ కల్కి అలంకరణలో జగన్నాథుడు

ద్వారకాతిరుమల,మేజర్ న్యూస్: చిన్న వెంకన్న ఆలయానికి ఉపాలయమైన లక్ష్మీపురం గ్రామంలో శ్రీ వెంకటేశ్వర సంతాన వేణుగోపాల జగన్నాథ స్వామి వారి ఆలయంలో శ్రీ జగన్నాథ స్వామి వారి రథోత్సవం అత్యంత వైభవముగా నిర్వహిస్తున్నారు.శ్రీ వైఖానస ఆగమ విధిగా దశావతార అలంకారాలలో భాగంగా 9వ రోజు స్వామివారు శ్రీ కల్కి అలంకారంలో భక్తులకు దర్శన భాగ్యాన్ని కల్పించారు.స్వామివారిని దర్శించుకున్న భక్తులు పరవశించి పూజలు నిర్వహించుకున్నారు.అనంతరం ఆలయ అర్చకులు స్వామివారి తీర్థప్రసాదాలను అందించారు.

మనలో సామర్థ్యాన్ని నైపుణ్యాలుగా మార్చుకోవాలి

ఏలూరు,మేజర్న్యూస్: పుట్టుకతోనే మనలో అనేక సామర్థ్యాలు ఉంటాయని, అవకాశం వచ్చినప్పుడు వాటిని నైపుణ్యాలుగా మార్చుకునే దిశగా ప్రయత్నం చేయాలని సిస్టర్ సుశీల పేర్కొన్నారు. స్థానిక సెయింట్ థెరెసా మహిళా స్వయం ప్రతిపత్తి కళాశాలలో కామర్స్ విభాగం నిర్వహించిన ప్రపంచ యువజన నైపుణ్యాల దినోత్సవం లో కళాశాల పీజీ డైరెక్టర్, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ సిస్టర్ సుశీల ప్రసంగించారు. ప్రతి సంవత్సరం జూలై 15వ తేదీన ప్రపంచ యువజన నైపుణ్యాల దినోత్సవం జరుపుకోవాలని 2014లో ఐక్యరాజ్యసమితి సర్వసభ్య సమావేశం ప్రకటించింది. తదనుగుణంగా మనం యువతలోని నైపుణ్యాలను వెలికి తీయడానికి వివిధ పోటీలను నిర్వహించుకుంటున్నామన్నారు. చరిత్ర అధ్యాపకురాలు డాక్టర్ కళ్యాణి మాట్లాడుతూ ప్రపంచంలో సవాళ్లపై యువత అవగాహన ఏర్పరచుకుని, వాటిని ఎదుర్కొనే శక్తిని పెంపొందించుకోవాలన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు నృత్యం, సంగీతం, హాస్య వల్లరి, కవితా రచన, మెహందీ, కేశాలంకరణ, ఏకపాత్రాభినయం లాంటి వివిధ అంశాలలో పోటీలను నిర్వహించి ప్రదానం గావించారు. కార్యక్రమాన్ని కామర్స్ విభాగాధిపతి సుబ్రహ్మణ్యం సూచనలతో అధ్యాపకులు జగదీశ్వరి, హారిక, లావణ్య నిర్వహించారు.

రిటైర్డ్ ఎస్సై సీతారామయ్యకు నివాళులు

పాలకొల్లు,మేజర్ న్యూస్: స్థానిక కిరాణ మర్చంట్ అసోసియేషన్ భవనం నందు రిటైర్డ్ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ దివంగత మేరువు సీతారామయ్య సంతాప సభను సోమవారం నిర్వహించారు. పలువురు పోలీసు అధికారులు,రాజకీయ ప్రముఖులు, ప్రజాప్రతి నిధులు నివాళులర్పించారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ పోలీస్ శాఖకు ఆయన చేసిన నిజాయితీ సేవలను కొనియాడారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎపిడబ్ల్యూజెఎఫ్ ప.గో.జిల్లా కన్వీనర్ ,భాగ్య కౌన్సిలర్ పొట్లూరు శ్రీనివాస్, గుండా రామకృష్ణ,జక్కం శెట్టి ప్రసాదు,గుడాల బాలాజీ, గుత్తుల సాల్మన్ దొర,జయ రామకృష్ణ మండెల అప్పలరాజు,పడాల గోపికృష్ణ,ఎం ఎన్ వి సాంబశివ రావు,వంగా నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ

ద్వారకాతిరుమల,మేజర్ న్యూస్: స్థానిక మండల పరిషత్ పాఠశాల నందు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సోమవారం ఉదయం మొక్కలను నాటారు. ఎమ్మెస్సార్ ట్రస్ట్ ద్వారా మొగతడకల శ్రీనివాస్ రావు దంపతులు చేతులమీదుగా విద్యార్థులకు 50 వేల రూపాయలు విలువ గల పుస్తకాలను పంపిణీ చేశారు.ముందుగా యువ నాయకుడు మెగతడకల ఓం ప్రకాష్ ఆధ్వర్యంలో స్కూల్ ఆవరణలో పెరిగిన పిచ్చి మొక్కలను శుభ్రపరిచారు. శ్రీనివాసరావు మాట్లాడుతూ నేటి విద్యార్థులే రేపటి భవిష్యత్తుకు బాటసారులు అన్నారు.

వైయన్ కళాశాలలో ప్రపంచ యువ నైపుణ్యాల దినోత్సవం

నర్సాపురం,మేజర్ న్యూస్ : స్థానిక శ్రీ వై ఎన్ కళాశాల హెచ్.ఆర్.డి. ఆధ్వర్యంలో ప్రపంచ యువ నైపుణ్యాల దినోత్సవాన్ని ఘనంగా జరిపారు. సోమవారం జరిగినఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాలకొల్లుకు చెందిన వేదాంతం సదా శివ మూర్తి పాల్గొని మాట్లాడుతూ,'పార్శ్వ ఆలోచన నైపుణ్య విధానం, తద్వారా ఉపయోగాలు ,అవి మన నిత్య జీవితంలో ప్రాక్టికల్‌గా ఎలా ఉపయోగపడతాయి అనే వాటిపై వివరణ ఇచ్చారు.

సమాచార నైపుణ్యాలను పెంపొందించుకున్న ట్లైతే జీవితంలో సాధించలేనిదంటూ ఉండదని,యువత మెదడుకు పదును పెట్టినట్లైతే విజయాలను సొంతం చేసుకోవచ్చని' అన్నారు.

ఈ కార్యక్రమంలో గవర్నింగ్ బాడీ మెంబర్ చేగొండి సత్య నారాయణ మూర్తి, కళాశాల రీసెర్చ్ అకడమిక్ అడ్వైజర్ ఆర్. వి.సుబ్బారావు, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ బెజవాడ వెంకట రత్నం, హెచ్ ఆర్ డి సెంటర్ డైరెక్టర్ డా.చినిమిల్లి శ్రీనివాస్, వేదాంతం సుందరి, శ్రీ.వై.ఎన్.డి. జె. కళాశాల ప్రిన్సిపాల్ అందే రామ కృష్ణ, పి..జి.సెంటర్ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ ఆర్.పార్థ సారథి, పి.సుబ్బారావు, సారంగపాణి, సి.హెచ్.రవి, మారుతీరావు, మౌనిక తదితరులు పాల్గొన్నారు.

ప్రజలందరూ భక్తి భావాన్ని పెంపొందించుకోవాలి

ఏలూరు,మేజర్ న్యూస్: ప్రజలందరూ ఐకమత్యంగా జీవిస్తూ, భక్తిభావాన్ని పెంపొందించుకోవాల్సిన అవసరం ఉందని ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి హితవు పలికారు. ఏలూరు శనివారపుపేటలోని లునానీ పార్కు ఇస్కాన్ మందిరం నుండి సోమవారం శ్రీ జగన్నాథ రథయాత్ర మహోత్సవాన్ని నిర్వహించారు. ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఈ యాత్రను ఏలూరు ఎమ్మెల్యే బడేటి రాధా కృష్ణయ్య(చంటి) ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పూరీ జగన్నాథ స్వామి రథయాత్రకు అనుసంధానంగా ప్రపంచవ్యాప్తంగా వెయ్యి నగరాల్లో జగన్నాథుని రథయాత్ర నిర్వహిస్తున్నారని, వాటిలో ఏలూరు నగరం ఉండడం గర్వంగా భావిస్తున్నానన్నారు. పూరీ జగన్నాథుని యాత్రలో మూలవిరాట్ లతో రథయాత్రను నిర్వహించడం ఆనవాయితీగా వస్తోందని తెలిపారు. ఏలూరు ఇస్కాన్ అధ్యక్షులు రాధా వల్లభదాస్ మాట్లాడుతూ ప్రజలందరిలో భక్తిభావాన్ని పెంపొందించేందుకు జగన్నాథుడే స్వయంగా భక్తుల వద్దకు రావడమే రథయాత్ర ప్రత్యేకత అని పేర్కొన్నారు.

ప్రైవేటు వైద్యశాలను సీజ్ చేసిన అధికారులు

వేలేరుపాడు,మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని శ్రీనివాస నర్సింగ్ హోం అనే ప్రైవేటు వైద్యశాలను సోమవారం అధికారులు సీజ్ చేశారు.2021 జనవరి 27న ఈ వైద్యశాలలో మండలంలోని మల్లారం గ్రామానికి చెందిన మడకం నాగమణి అనే నిండు గర్భిణీ ఆపరేషన్ వికటించి ప్రాణాలు కోల్పోవడంతో భర్త పిర్యాదు మేరకు అప్పట్లో వైద్యశాలను సీజ్ చేశారు.ఈ నేపథ్యంలో వైద్యుడు కేశగాని శ్రీనివాస్ రాజకీయ,అధికారుల అండలతో తిరిగి వైద్యశాలను తెరిచి తన వైద్యాన్ని కొనసాగిస్తున్నారు. కాగా ఈ నెల 8న ఫిర్యాదు దారుడు మరో దఫా జిల్లా కలెక్టర్ కు పిర్యాదు చేయడంతో కలెక్టర్ ఆదేశాల మేరకు డియం,అండ్ హెచ్ ఓ సురేష్ కుమార్,డీఈయం ఓ నాగ రత్నం, స్థానిక ప్రభుత్వ వైద్యశాల వైద్యులు అఖీబ్, రెవెన్యూ,పోలీస్ అధికారుల సమక్షంలో వైద్య శాలను సీజ్ చేశారు.

ప్రారంభమైన రహదారుల మరమ్మత్తు పనులు

తాడేపల్లిగూడెం,మేజర్ న్యూస్: తాడేపల్లిగూడెం నియోజకవర్గం స్థానిక ఒకటో వార్డు ముస్లిం కాలనీ నందు 33 లక్షల రూపాయలతో డ్రైనేజీ,సిమెంట్ రోడ్లు పనులు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా జనసేన పట్టణ అధ్యక్షుడు వర్తనపల్లి కాశి, జనసేన పార్టీ ఒకటవ వార్డు ఇంచార్జ్ చాపల రమేష్ పనులను పర్యవేక్షించారు. వర్తనపల్లి కాశి మాట్లాడుతూ తాడేపల్లిగూడెం శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్ 10 కోట్ల రూపాయలతో నియోజకవర్గ పనులు మొదలు పెట్టారని అందులో భాగంగా స్థానిక ఒకటవ వార్డు ముస్లిం కాలనీ నందు సీసీ రోడ్డు, డ్రైనేజీ అవుట్ పనులు మొదలెట్టారని, కూటమి ప్రభుత్వం వచ్చిన నెల రోజులలో 10 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు మొదలెట్టడం ఒక బొలిశెట్టికే సాధ్యమైనదని, నియోజకవర్గ ప్రజలు అదృష్టవంతులని అన్నారు.ఈ కార్యక్రమంలో కేశవభట్ల విజయ్, బయనపాలేపు ముఖేష్, లోవరాజు, సంధక రమణ, అల్లు సత్య, పండు, మున్సిపల్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు పక్కన పొదలు తొలగింపు

వేలేరుపాడు,మేజర్ న్యూస్ : మండలంలోని పాత పూచిరాల రోడ్డు పక్కన ఉన్న ముళ్ళ పొదలను సోమవారం తొలగించారు.రోడ్డుకి ఇరువైపులా కమ్ముకొన్న పొదలు వలన వాహన చోదకులు నానా ఇబ్బందులు పడుతున్న విషయంపై గ్రామస్తులు కూటమి ప్రభుత్వ మండల నాయకుల వద్ద మొర పెట్టుకోగా వారు వెంటనే స్పందించి జేసీబిని ఏర్పాటు చేశారు.

రోడ్డు మార్గం బాగు చేయించడంతో గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షులు అమర వరపు అశోక్,జనసేన మండల అధ్యక్షులు గణేశుల ఆదినారాయణ,జన సేన ప్రధాన కార్యదర్శి పొట్ల మోహన్ దొర,పిట్టా రమేష్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లా ఎస్పికి పోలీసు అసోసియేషన్ నేతల శుభాకాంక్షలు

ఏలూరు,మేజర్ న్యూస్: ఏలూరు జిల్లా నూతన ఎస్పీగా బాధ్యతలు చేపట్టిన కొమ్మి ప్రతాప్ శివ కిషోర్ని మర్యాదపూర్వకంగా కలసి పుష్పగుచ్చం అందించిన ఏలూరు జిల్లా పోలీసు అసోసియేషన్ అధ్యక్షుడు నాగేశ్వరరావు. ఆయనతోపాటు వైస్ ప్రెసిడెంట్ భావన కుమార్, రాష్ట్ర జాయింట్ సెక్రటరీ మరియు జిల్లా ట్రెజరర్ నాని ,ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎస్. రమేష్ కుమార్, జిల్లా జాయింట్ సెక్రెటరీ రత్న కుమారి, కార్యవర్గ సభ్యులు వేణు, గోపి పాల్గొన్నారు.

క్రీడాకారులను అభినందించిన జిల్లా కలెక్టర్

ఏలూరు,మేజర్ న్యూస్: కర్నూలులో జరిగిన 9వ సబ్ జూనియర్, జూనియర్స్, రాష్ట్ర స్విమ్మింగ్ ఛాంపియన్ షిప్‌లో ఏలూరు జిల్లాతరపున పాల్గొని బంగారు,రజిత,కాంస్య పతకాలు పొందిన స్విమ్మింగ్ క్రీడాకారులను జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి అభినందించారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని సోమవారం స్థానిక కలెక్టరేట్ గోదావరి సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి,జెసి బి.లావణ్య వేణి లను మర్యాదపూర్వకంగా విజేతలు కలిసారు. ఈ సందర్భంగా వారికి అభినందనలు తెలుపుతూ భవిష్యత్‌లో జాతీయస్థాయిలో ఉత్తమ ప్రదర్శన ప్రదర్శించి మరిన్ని పతకాలు సాధించాలని కలెక్టర్ ఆకాంక్షించారు. స్విమ్మింగ్ ఛాంపియన్ షిప్ లో విజేతలుగా నిలిచిన క్రీడాకారులను జిల్లా జాయింట్ కలెక్టర్ బి.లావణ్యవేణి క్రీడాకారులను ప్రత్యేకంగా అభినందించారు. క్రీడాకారుల వెంట డిఎస్‌డిఓ బి.శ్రీనివాసరావు,జిల్లా స్విమ్మింగ్ అసోషియేషన్ సెక్రటరీ ఐ.మల్లిఖార్జునరావు తదితరులు ఉన్నారు.

సబ్ జూనియర్ విభాగంలో డి.స్వామినాయుడు, స్విమ్మింగ్‌లో వివిధ విభాగాల్లో 5బంగాలు పతకాలను గెలుచుకున్నారు. జూనియర్ విభాగంలో బి.ధనుష్‌సాయిరెండుబంగారుపతకాలు గెలుచుకోగా, పి.రఘురాం రెండు కాంస్య పతకాలను, సబ్ జూనియర్ విభాగంలో యండి సిద్ధ మూడు విభాగాల్లో వెండి పతకాలు, ఒక విభాగంలో కాంస్య పతకాన్ని గెలుచుకున్నారు. సిహెచ్ పూర్ణి జూనియర్ విభాగంలో 1500 మీటర్ల ఫ్రీ స్టైల్ విభాగంలో వెండి పతకాన్ని జె. యశస్వినీ 200 మీటర్ల బ్రెస్ట్ స్ట్రోక్ లో వెండి పతకాన్ని, పి. శ్రాగ్విత 100 మీటర్ల బటర్ ఫైల్ లో వెండి పతకాన్ని పొందారు.

మంత్రి పార్థసారథిని కలుసుకున్న నూతన ఎస్పి

ఏలూరు,మేజర్ న్యూస్: జిల్లా ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన కొమ్మి ప్రతాప్ శివ కిషోర్ సోమవారం జిల్లా అధికారుల సమీక్ష సమావేశానికి విచ్చేసిన రాష్ట్ర సమాచార పౌర సంబంధాలు, గృహ నిర్మాణ శాఖా మంత్రి కొలుసు పార్థసారథికి పూల మొక్క అందించి మర్యాద పూర్వకంగా కలిశారు.

పారదర్శకంగా ఉచిత ఇసుక విధానం

- ఫిర్యాదుల కోసం జిల్లా స్థాయిలో టోల్ ఫ్రీ నెంబర్లు 1800-425-6025

జిల్లా మైనింగ్ కార్యాలయంలో 08812-234014

ఏలూరు,మేజర్ న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఉచిత ఇసుక విధానాన్ని పారదర్శకంగా, పటిష్టంగా అమలు చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి చెప్పారు. సోమవారం స్థానిక గోదావరి సమావేశ మందిరంలో జిల్లాస్థాయి శాండ్ కమిటీ సమావేశం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి మాట్లాడుతూ గోదావరి పరివాహక ప్రాంతంలో ఇసుక డిసిల్టింగ్ కోసం నీటిపారుదల శాఖ సిఇ నుండి ఇసుక సాధ్య, సాధ్యాల నివేదికలను పొందాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఉచిత ఇసుక విధానాన్ని మరింత పటిష్టంగా అమలు చేసే దిశగా ఇసుక అక్రమ వెలికితీత, రవాణాచేసే చర్యలను నిరోధించేందుకు జిల్లాస్థాయి కంట్రోల్ రూమ్ ను మైన్స్ ఎడి కార్యాలయంలో 1800-425-6025 టోల్ ఫ్రీ నెంబరుతో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అక్రమ,అనధికారిక త్రవ్వకాలపై ఉక్కుపాదం మోపుతూ అటువంటి వాటిని నిరోధించేందుకు నిర్ధేశించిని జరిమానాలకు సంబంధించి విస్తృత ప్రచారం కల్పించాలన్నారు. సమావేశంలో జిల్లా జాయింట్ కలెక్టర్ బి.లావణ్యవేణి,ఐటిడిఎ పివో యం.సూర్యతేజ, జిల్లా పంచాయితీ అధికారి తూతిక శ్రీనివాస్ విశ్వనాధ్, సెబ్ జాయింట్ డైరెక్టర్ ఎన్. సూర్యచంద్రరావు, ఆర్డిఓలు ఎన్ఎస్ కె ఖాజావలి, వై. భవానీశంకరి, కె.అద్దయ్య, మైనింగ్,రవాణా, ఇరిగేషన్, తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వాల నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలి

- ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్

జగ్గంపేట, మేజర్ న్యూస్ : జగ్గంపేట నియోజకవర్గంలో జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వాల నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలని జగ్గంపేట నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ అన్నారు. జగ్గంపేటలోని పరిణయ ఫంక్షన్ హాల్ నందు తుమ్మలపల్లి రమేష్ ఆధ్వర్యంలో జనసేన పార్టీ జగ్గంపేట నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు జనసైనికులు హాజరయ్యారు. ఈ సందర్భంగా జనసైనికులు ఉద్దేశించి తుమ్మలపల్లి రమేష్ మాట్లాడుతూ జన సైనికులంతా సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకొని నూటికి నూరు శాతం పూర్తి చేయాలన్నారు. ఇది కేవలం సభ్యత్వం నమోదు మాత్రమే కాదని ఒక పేద వాని కుటుంబాన్ని ఆదుకునే భరోసా కార్యక్రమం అన్నారు. 500 రూపాయలు మనము సభ్యత్వ నమోదు ఇస్తే దానికి పవన్ కళ్యాణ్ గారు 1500 జోడించి ఒక వ్యక్తికి ?2,000 సభ్యత్వం ఇన్సూరెన్స్ కట్టడం జరుగుతుందన్నారు.దురదృష్టవశాత్తు ఆ వ్యక్తికి ఏదైనా జరగరానిది జరిగితే.. ఈ యొక్క సభ్యత్వం ద్వారా ఆ కుటుంబాన్ని ఎంతగానో ఆదుకుంటుందన్నారు.

నగరపాలక సంస్థ ప్రజా సమస్యల పరిష్కార వేదికలో 24 అర్జీలు స్వీకరణ

- మున్సిపల్ అదనపు కమిషనర్ పీఎం.సత్యవేణి

రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సమస్యలను త్వరిత గతిన పరిష్కరించేందుకు ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వచ్చిన ప్రతి అర్జిదారుని సమస్యలను పరిష్కరించడం జరుగుతుందని నగరపాలక సంస్థ మున్సిపల్ అదనపు కమిషనర్ పీఎం సత్యవేణి అన్నారు. సోమవారం ఉదయం నగర పాలక సంస్థ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ప్రజల నుంచి నగరపాలక నగరపాలక సంస్థ కమీషనర్ తరపున మున్సిపల్ అదనపు కమిషనర్ పీఎం సత్యవేణి 24 అర్జీలను స్వీకరించామన్నారు.

ఈ సందర్భంగా మున్సిపల్ అదనపు కమిషనర్ పీఎం సత్యవేణి మాట్లాడుతూ నగర ప్రజల సమస్యలను అత్యంత ప్రాధాన్యతనిస్తూ త్వరితగతిన పరిష్కరించడం జరుగుతుందని జరిగిందన్నారు.

–ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వచ్చిన అర్జీలు: వితంతు పెన్షన్, డ్రైనేజి, మురుగు నీరు,ఇంటి పన్ను, వీధిలైట్స్, స్పీడ్ బ్రేకర్ లు తదితర సమస్యలు పై అర్జీ దారుల నుంచి ఫిర్యాదులు అందాయన్నారు.ఈ రోజు వచ్చిన అర్జీలు...రాజమహేంద్రవరం లలిత నగర్‌కి చెందిన కె.అరుణకుమారి తన భర్త చనిపోయి సంవత్సరకాలం అయినప్పటికీ తనకు ఇంతవరకు వితంతు పింఛను రాలేదని సాధ్యమైనంత త్వరగా ఇప్పించవలసిందిగా అర్జీ ద్వారా కోరారు.

రాజమహేంద్రవరం దేవి చౌక్‌కు చెందిన మహమ్మద్ జహీరాబాద్ అనే ముస్లిం యువత తన భర్త చనిపోయి మూడు సంవత్సరాలు గడిచిన ఇంకా తనకు వితంతు పెన్షన్ మంజూరు కాలేదని తనకు వితంతు పించను మంజూరు చేయవలసిందిగా కోరారు. రాజమహేంద్రవరం శంభు నగర్ రైతు బజారు రాముల వారి వీధి మెయిన్ రోడ్డు నందు వాహనాలు రద్దీగా ఉండటంతో చిన్న పిల్లలు, వృద్దులు తిరుగుతున్నందున అక్కడ స్పీడ్ బ్రేకర్స్ వేయవలసిందిగా వారు అర్జీలో కోరడం జరిగింది. రాజమహేంద్రవరంకు చెందిన వై. వీరభద్రరావు తాను ఇంటి పన్ను చెల్లించేందుకుగాను డిమాండ్ నోటీసు కొరకు విన్నపము. రాజమహేంద్రవరానికి చెందిన డి. రత్నకుమారి తన పేరుతో ఉన్న ఇంటి పన్ను పొరపాటున వేరే వారి పేరు మీదకు మార్పు అయినందున దీనిని తిరిగి తన పేరుతో మార్పు చేయవలసిందిగా కోరారు. రాజమహేంద్రవరానికి చెందిన ఎం. వాణిశ్రీ తనకు ఇళ్ల స్థలం ఇప్పించవలసిందిగా దరఖాస్తులు వివరించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో సూపర్నెంట్ ఇంజనీర్ జి.పాండురంగారావు, సిటీ ప్లానర్ జి.వి.ఎస్. ఎన్. మూర్తి తదితరులు పాల్గొన్నారు.

పురుగు మందుల షాపులు తనిఖీ

కుక్కునూరు,మేజర్ న్యూస్: కుక్కునూరు మండల వ్యవసాయ అధికారి రెంటపల్లి బాలాజీ సోమవారం మధ్యాహ్నం కుక్కునూరు గ్రామంలో గల స్థానిక పురుగు మందుల దుకాణాలను తనిఖీలు చేశారు. తనిఖీలలో బయో ఉత్పత్తులు ఎక్కడా కూడా దొరకలేదని తెలిపారు. కొన్ని బయో ఉత్పత్తులు ప్రభుత్వ అనుమతించబడిన,జి2 రిజిస్ట్రేషన్ అయిన ఉత్పత్తులు మాత్రమే అమ్మడానికి అనుమతులు ఉన్నాయని తెలిపారు. ఎప్పటికప్పుడు విత్తనాలు,ఎరువులు,పురుగు మందుల శాంపిల్స్‌ను తీసి వాటి నమూనాలను ప్రభుత్వ పరిశోధనశాలలకు పంపడం జరుగుతుంది అని తెలిపారు. ఒకవేళ అవి ఫెయిల్ అయితేవెంటనే కోర్టు కేసులునమోదు చేయడం జరుగుతుంది అని తెలిపారు.స్థానికంగా ఉన్నదుకాణాలలోరెండిటిని విత్తనాలు,ఎరువులు,పురుగు మందుల బిల్లు బుక్‌లు, పీసీలు,' ఓ 'ఫామ్ లు, గోడౌన్ లు, స్టాక్ రిజిస్టర్ లు,ఫిజికల్

స్టాక్‌లు, ఇన్వాయిస్‌లు కూడా తనిఖీ చేశానని వారు ఒక ప్రకటనలో తెలియజేశారు.

సీజనల్ వ్యాధులు రాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలి

పెదవేగి,మేజర్ న్యూస్ : ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు సీజనల్ వ్యాధులు విజ్రింబించే అవకాశం ఉందని ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని అసిస్టెంట్ మలేరియా అధికారి జే.గోవిందరావు సూచించారు. స్థానిక పెదవేగి మండలం వెంకటకృష్ణాపురం గ్రామంలో పెదవేగి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారులు డాక్టర్ పూర్ణిమ డాక్టర్ మాధవి సూచనల మేరకు ఆరోగ్య సిబ్బంది చేత ఇంటింటా ఫీవర్ సర్వే,దోమలు లార్వా పెరిగే స్థలాలను గుర్తించి వాటిని నాశనం చేయడం కార్యక్రమం నిర్వహిస్తూ అక్కడ ప్రజలకు వర్షాకాలంలో సంభవించే అంటువ్యాధులైన డెంగు, మలేరియా, టైఫాయిడ్,నీళ్ల విరోచనాలు, కామెర్లు మొదలగు వ్యాధుల పట్ల కరపత్రాలు పంచుతూ అవగాహన కల్పించారు. వ్యక్తిగత పరిశుభ్రత లోపం వల్ల నీళ్ల విరోచనాలు, టైఫాయిడ్,కామెర్లు సంక్రమిస్తాయి కాబట్టి భోజనానికి ముందు ముందు చేతులు పరిశుభ్రపరచుకోవాలని, కాచి చల్లార్చిన నీటిని త్రాగాలని ఎవరికి ఎటువంటి అనారోగ్య సమస్య ఉన్న అశ్రద్ధ చేయకుండా వెంటనే వైద్య సిబ్బందిని సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ డి.రోజ్ మేరీ హెల్త్ సూపర్వైజర్ రమేష్ హెల్త్ అసిస్టెంట్స్ మేక శ్రీనివాసరావు, రమేష్ బాబు, ప్రసాద్,విజయవర్ధన్, సంపత్ ఎంఎల్ హెచ్ పి, మంగ,ఏఎన్ఎం మౌనిక,ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజలకు మెరుగైన సేవలు

- జిల్లాలో కలెక్టర్ నాయకత్వంలో సమర్ధవంతమైన అధికార బృందం పనిచేస్తోందని మంత్రి కొలుసు పార్థసారథి కితాబు

ఏలూరు, మేజర్ న్యూస్: ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేసి ప్రభుత్వానికి, శాసన సభ్యులకు, అధికార యంత్రాంగానికి మంచిపేరు తీసుకువచ్చేలా సమన్వయంతో సమర్ధవంతంగా అధికారులు పనిచేయాలని రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార శాఖ మంత్రి కొలుసు పార్థసారథి చెప్పారు. సోమవారం ఏలూరుకు విచ్చేసిన రాష్ట్రమంత్రి కొలుసు పార్థసారథి స్థానిక గోదావరి సమావేశ మందిరంలో జరిగిన సమీక్షా సమావేశం అనంతరం పాత్రికేయులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నో ఆశలతో కని విని ఎరుగని ఘన విజయాన్ని ప్రజలు ఈ ప్రభుత్వానికి అందించారని ఆ విజయాన్ని గర్వంగా భావించకుండా బాధ్యతగా స్వీకరించి ప్రజల ఆశలు, ఆకాంక్షలను తీర్చే విధంగా కృషిచేస్తామన్నారు.రాష్ట్రంలో పరిశ్రమల స్థాపనకు, రాష్ట్ర ఆర్థిక పరిపుష్టిని పెంపొందించడానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఎంతో ఆలోచన చేస్తూ ముందుకు వెళుతున్నారన్నారు.

– జిల్లా యంత్రాంగానికి మంత్రి కితాబు –

ఏలూరు జిల్లాలో జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి నాయకత్వంలో మంచి సమర్ధవంతమైన అధికార బృందం పనిచేస్తుందన్నారు. ఇందుకు సమావేశంలో ప్రభుత్వ పథకాల వివరాలు, అమలు, ప్రగతిని బాగా వివరించడమే ఇందుకు తార్కాణమని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వ పథకాల ఫలాలను ప్రజలకు అందేలా జిల్లా యంత్రాంగం మరింత బాగా పనిచేయాలని ఆయన ఆకాంక్షించారు.ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి, శాసన సభ్యులు బడేటి రాధాకృష్ణయ్య(చంటి), చింతమనేని ప్రభాకర్, సొంగా రోషన్ కుమార్, పత్సమట్ల ధర్మరాజు, మద్దిపాటి వెంకట్రాజు, జాయింట్ కలెక్టర్ బి. లావణ్యవేణి పాల్గొన్నారు.

మహిళల ఆర్థిక ఎదుగుదల కుటుంబానికి, దేశానికి ప్రయోజనం

పాలకోడేరు,మేజర్ న్యూస్: మహిళలు ఆర్థిక ఎదుగుదల వారి కుటుంబంతో పాటు, దేశ ప్రగతికి ప్రయోజనంగా ఉంటుందని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు. సోమవారం పాలకోడేరు మండల సమైక్య భవన్ నందు 20 మండలాల సమైక్య అధ్యక్షులు, ఏపీఎంలు, డిపిఏంలుతో ఏర్పాటుచేసిన జిల్లా సమైక్య సమావేశంలో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ మహిళలు ఆర్థిక శక్తిగా ఎదిగేందుకు అందివచ్చిన ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అల్పాదాయ వర్గాల మహిళలు తప్పకుండా గ్రూపులో చేరేందుకు అవకాశాలు కల్పించాలని తెలిపారు. నూరు శాతం రుణాలు రికవరీ అయ్యేలా చర్యలు చేపట్టాలన్నారు. ప్రతి మండలంలో గ్రామ సంఘాల ఆధ్వర్యంలో ప్రతి మహిళ ఏదో ఒక కార్యక్రమాన్ని చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో డిఆర్‌డిఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఎంఎస్ఎస్ వేణుగోపాల్,డిఆర్డిఏ డిపిఎంలు డి.వెంకటేశ్వరారావు, కె.శ్రీనివాస్, ఎస్.కుసుమ కుమారి, ఎం.శ్రీనివాస్ ప్రసాద్, బి.రామకృష్ణ, భీమవరం టి.మురళి కృష్ణ, ఏపీవో పెన్షన్ లు టి.బాలకోటయ్య, ఏపిఎం యు.రవికుమార్, జెండర్ ఏపీఎంలు పి.శ్రీరామ్, నాగేంద్ర, స్త్రీనిధి మేనేజర్లు, జిల్లా సమైక్య అధ్యక్షులు పీ.అరుణ కుమారి, వైస్ ప్రెసిడెంట్ డి.ప్రవీణ, సెక్రటరీ ఓ.కమల, జాయింట్ సెక్రటరీ డి.ఆదిలక్ష్మి, మండల సమాఖ్య ప్రెసిడెంట్ లు, అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్ లు పాల్గొన్నారు.

అసంపూర్తిగా అంగన్వాడి భవనం

పెరవలి, మేజర్ న్యూస్ : తూర్పుగోదావరి జిల్లా పెరవలి మండలం నల్లాకుల వారిపాలెం గ్రామంలో అంగన్వాడి సెంటర్ నెంబర్ 6 పాఠశాలకు సంబంధించిన అంగన్వాడి బిల్లింగ్ గత రెండు సంవత్సరాలుగా నత్తనడకను తలపించేలా నిర్మాణం జరుగుతుంది. ప్రస్తుతం అంగన్వాడి స్కూల్ కి వచ్చే పిల్లలు ఈ ఆవరణలో ఉన్న చిన్న గదిలో కాలక్షేపం వెలదీస్తున్నారు. అసలే వర్షాకాలం కావడం ఆవరణలో కలుపు పిచ్చి మొక్కలు ఏర్పడటంతో నల్లాకులవారి పాలెం గ్రామ సర్పంచ్ నల్లాకుల వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో అంగన్వాడి స్కూలు ఆవరణలో కలుపు మందు పిచికారీ చేయించి కలుపు నివారణ చేయటంతో ఆమాత్రం అయినా అంగన్వాడి స్కూల్లో పిల్లలు కూర్చోగలుగుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు అంగన్వాడీ స్కూల్ బిల్డింగును వెంటనే కంప్లీట్ చేసి స్కూలుకు వచ్చే పిల్లలకు ఇబ్బందులు లేకుండా పిల్లలను అంగన్వాడి స్కూలుకు పంపే తల్లిదండ్రులకు ధైర్యంగా నింపే విధంగా తగు చర్యలు తీసుకోవాలనిఅంగన్వాడి స్కూల్ పిల్లల తల్లిదండ్రులు కోరుచున్నారు. అంగన్వాడి స్కూల్ కి కావాల్సిన కుర్చీలు, వాటర్ ప్యూరిఫైడ్ వాటర్ ఫిల్టర్, వంటి పరికరాలన్నీ వచ్చేసాయని బిల్డింగ్ తయారవుటమే తరువాయి అంగన్వాడి స్కూల్‌కి వచ్చే విద్యార్థుల సంఖ్య కూడాపెరుగుతుందని విద్యార్థులతల్లిదండ్రులు కోరుతున్నారు.

విద్యార్థులను ప్రయోజకులుగా తీర్చిదిద్దాలి

భీమవరం, మేజర్న్యూస్ :మెరుగైన విద్య బోధన ద్వారా విద్యార్థులను ప్రయోజకులను చేయాలని జిల్లా రెవెన్యూ అధికారి జె.ఉదయ భాస్కరరావు ప్రభుత్వ డిగ్రీ కళాశాలల ప్రిన్సిపాల్స్ ను కోరారు.

సోమవారం స్థానిక కలెక్టరేట్ డిఆర్ఓ ఛాంబర్ నందు జిల్లా రెవెన్యూ అధికారి జె.ఉదయభాస్కరరావు జిల్లాలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలల ప్రిన్సిపాల్స్‌తో సమావేశమై కాంట్రాక్ట్ అధ్యాపకుల బదిలీలపై చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి మాట్లాడుతూ విద్యార్థులకు కళాశా స్థాయిలో మెరుగైన విద్యను అందిస్తే ప్రయోజకులవుతారని, ఇందుకు అధ్యాపకులు కృషి చేయాలన్నారు. కళాశాల స్థాయిలో ఉద్యోగ అవకాశాలు వస్తే వారు ఆర్థికంగా మెరుగైన రీతిలో ఉండటంతో పాటు, కుటుంబానికి ఆసరాగా నిలుస్తారని అన్నారు. కళాశాలలో చేరడానికి వచ్చినప్పుడే ఏ కోర్సు అయితే వారికి ప్రయోజనం ఉంటుందో సూచనప్రాయంగా అవగాహన కల్పిం చాలన్నారు. డిగ్రీ చదువుతూనే వివిధ కంప్యూటర్ కోర్సులు నందు శిక్షణ పొందేలా చూడాలన్నారు. కమ్యూనికేషన్ స్కిల్స్, నైపుణ్యా అభివృద్ధి పెంపొందించుకునేందుకు తగిన సూచనలు అందజేయాలని ఈ సందర్భంగా సూచించారు. జిల్లాలో ఉన్న ఏడు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 26 మంది కాంటాక్ట్

అధ్యాపకులు పనిచేస్తున్నారని, వారు సర్వీస్ కొనసాగింపుకు చర్యలు తీసుకుంటున్నట్టు డిఆర్ఓ తెలిపారు.

ఈ సమావేశంలో పాలకొల్లు ఏ.ఎస్.ఎన్.ఎం కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రాజరాజేశ్వరి, డిఎన్ఆర్ ఉమెన్స్ కాలేజ్ ప్రిన్సిపాల్ డాక్టర్ పి.శోభారాణి, పెంటపాడు డి ఆర్ జి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్. వెంకటేశ్వరరావు, దుంప గడప వివి గిరి కాలేజ్ ప్రిన్సిపాల్ డాక్టర్ టియోగేశ్వరరావు, గణపవరం కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ నిర్మల కుమారి, తణుకు ఎస్.సి.ఐ.ఎం కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపాల్ ఆర్కే ఫణీంద్ర, భీమవరం ఆర్ ఆర్.డి.ఎస్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి.జ్ఞాన ప్రసూన్న పాల్గొన్నారు.

ప్రజాసమస్య పరిష్కార వేదికకు 10 ఫిర్యాదులు

కొవ్వూరు, మేజర్న్యూస్ : ప్రజా సమస్యపరిష్కార వేదిక కొవ్వూరు సబ్ కలెక్టర్ కార్యాలయంలో పది ఫిర్యాదులు నమోదయ్యాయి. దొమ్మేరు గ్రామంలో సేకరించిన చెత్తను గ్రామ శివారు జాతీయ రహదారిపై వేయడం వల్ల దుర్గంధం వెదజల్లుతుందని ఫిర్యాదు చేశారు. కొవ్వడ కాలువ ముంపుతో దొమ్మేరు పంగిడి గ్రామాలలో వందల ఎకరాలు నీట మునిగాయని ఫిర్యాదు అందింది. ధర్మవరం గ్రామంలో డ్రైనేజీలు పూడికతో ధుర్గంధం వెదజల్లుతుందని ఫిర్యాదు నమోదయింది. పలు వ్యక్తిగత సామాజిక సమస్యలపై వచ్చిన ఫిర్యాదులను సబ్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాత్సవ స్వీకరించారు.